# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 30-09-2024** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **దేశంలో 70 ఏళ్ల పైబడిన వారికి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమాను అమలు చేసేందుకు పేర్లు నమోదు చేసుకోవాలని రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్య శాఖ సూచించింది.**
2. **ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడుల సాధనే లక్ష్యంగా రాష్ట్ర పరిశ్రమల శాఖ కన్సల్టెటివ్ ఫోరంను ఏర్పాటు చేసింది.**
3. **హైదరాబాదులో మూసీ నిర్వాసితులకు న్యాయం చేస్తామని తెలంగాణా ఐ.టి., ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి డి. శ్రీధర్ బాబు తెలిపారు.**
4. **దేశ వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్రం ముందుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కొనియాడారు.**
5. **ఆదిమ గిరిజన తెగల సంక్షేమం కోసం జన్ జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్ పథకాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అక్టోబర్ రెండవ తేదీన ప్రారంభిస్తారు.**

==========================

దేశంలో 70 ఏళ్ల పైబడిన వారికి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకం ప్రయోజనాలు కల్పించడానికి అర్హులైన వారి పేర్లను నమోదు చేయాలని రాష్ట్రాలు ..., కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ అదనపు కార్యదర్శి ఎల్.ఎస్. చాంగ్ సన్ రాష్ట్రాలకు లేఖ రాశారు. ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందాలనుకునే వృద్ధుల పేర్లు నమోదు కోసం ఆయుష్మాన్ మొబైల్ యాప్...., వెబ్ సైట్‌లో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసినట్టు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. ఈ పథకంలో పేర్లు నమోదు చేసుకున్న అర్హులందరికీ ఆయుష్మాన్ కార్డులు జారీ చేస్తామని, ఈ- రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, పథకం కూడా త్వరలో అమలులోకి వస్తుందని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది.

--------------------------

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా రాష్ట్ర పరిశ్రమల శాఖ కన్సల్‌టేటివ్ ఫోరంను ఏర్పాటు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ...., భారత పరిశ్రమల సమాఖ్య భాగస్వామ్యంతో ఈ ఫోరం ఏర్పాటయింది. ఈ మేరకు పరిశ్రమల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రి నారా లోకేష్ ఫోరం చైర్మన్‌గా వ్యవహరిస్తారు. పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ప్రభుత్వం ...,.పారిశ్రామిక వేత్తల మధ్య అనుసంధాన కర్తగా ఈ ఫోరం పని చేస్తుంది.

--------------------------

సి.పి.ఎం. పోలిట్ బ్యూరో ..., సెంట్రల్ కమిటీ తాత్కాలిక సమన్వయకర్తగా సీనియర్ నాయకులు ప్రకాష్ కారత్ వ్యవహరించనున్నారు. ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణించిన నేపథ్యంలో డిల్లీలో జరుగుతున్న పార్టీ కేంద్ర కమిటీ సమావేశం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో మదురై పట్టణ వేదికగా సి.పి.ఎం. 24వ అఖిల భారత మహాసభలు జరగనున్నాయి. పార్టీ నూతన ప్రధాన కార్యదర్శిని ఈ మహా సభలలో ఎన్నుకోనున్నారు.

---------------------------

హైదరాబాదు నగరంలో మూసీ నిర్వాసితులకు న్యాయం చేస్తామని తెలంగాణ ఐ.టి..., ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి డి. శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. హైదరాబాదులో నిన్న ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ..... సొంత ఇళ్లు లేని వారికి ఇందిరమ్మ గృహాలు నిర్మించి ఇస్తామని హామి ఇచ్చారు. చెరువుల ఆక్రమణలను తొలగించే అంశంపై ప్రతి జిల్లాలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశామని ..., ప్రజలకు ఎటువంటి సందేహాలు వచ్చినా ఈ హెల్ప్ డెస్క్ ల ద్వారా నివృత్తి చేసుకోవచ్చునని శ్రీధర్ బాబు సూచించారు.

---------------------------

తిరుమల లడ్డులో కల్తీ జరిగిన అంశంపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నామని ఈ అంశంపై ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం అధిపతి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి తెలిపారు. తిరుపతిలో నిన్న ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ .... తిరుపతి తూర్పు పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసు సిట్ కు బదిలీ అయిందని ...., సిట్ అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు. కల్తీ నెయ్యికి బాధ్యులైన వారిని విచారించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని తెలిపారు.

---------------------------

సామాన్యులకు మేలు జరిగేలా తెలంగాణా రాష్ట్రంలో రెవిన్యూ వ్యవస్థను ప్రక్షా ఏళన చేస్తామని రాష్ట్ర రెవిన్యూ ...., గృహ నిర్మాణ ..., సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్ పేటలో నిన్న జరిగిన తహశీల్దార్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .... ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా చూడాలని సూచించారు. రెవిన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామని ...., ప్రజలకు అధికారులు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు.

---------------------------

పర్యావరణ పరిరక్షణలో భాగంగా తెలంగాణా రాష్ట్రం మొక్కలు నాటడంలో ముందుందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కొనియాడారు నిర్దేశించిన లక్ష్యం కంటే ఎక్కువగా మొక్కలు నాటారని మన్ కీ బాత్ కార్యక్రమంలో ఆయన అన్నారు. "ఏక్ పేడ్ మా కే నామ్"..... అమ్మ పేరుతో ఒక మొక్క ..... కార్యక్రమంలో అన్ని రాష్ట్రాలు సమాధికోత్సాహంతో పాల్గొనడం ప్రశంసనీయమని, మొక్కను నాటి ఆ మొక్కలో అందరూ తల్లిని చూసుకుంటున్నారని అన్నారు. గత జూన్ నుండి ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 80 కోట్ల మొక్కలు నాటడం గొప్ప విషయమని, ఈ కార్యక్రమంలో లక్ష్యాన్ని సాధించామని....., దీంతో తగ్గిపోతున్న వన సంపద మరలా పెరుగుతుందని నరేంద్ర మోడీ పేర్కొంటూ ....

....వాయిస్.... 22 సెకన్లు....

---------------------------

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన్ కి బాత్ ప్రసంగం ద్వారా విభిన్న అంశాలపై మాట్లాడి తమలో స్ఫూర్తి నింపుతున్నారని ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలలో నిన్న ఈ కార్యక్రమాన్ని ఆలకించిన పలువురు ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. బాపట్ల పట్టణంలో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆలకించిన ఒకరు ప్రధాన మంత్రి విప్లవాత్మకమైన కార్యక్రమాలు చేపట్టి ప్రజలలో చైతన్యం తీసుకువస్తున్నారని అంటూ ....

.. వాయిస్.. 25 సెకన్లు..

---------------------------

దేశంలోని ఆదిమ గిరిజన తెగల వారు నివసించే ప్రాంతాల్లో మౌలిక వసతులను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జన్ జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వచ్చే అక్టోబర్ రెండవ తేదీన ప్రారంభిస్తారు. దృశ్య మాధ్యమం ద్వారా ప్రధాన మంత్రి ప్రారంభించే ఈ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా ఆదిమ గిరిజన తెగల ప్రజలు నివసిస్తున్న వంద జిల్లాల అధికారులు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ నుండి విజయనగరం జిల్లా కూడా పాల్గొంటోందని ...., ఎస్. కోట ..., గంట్యాడ ..., బాడంగి ..., బొబ్బిలి ..., బొండపల్లి.... తదితర 11 మండలాలలో గిరిజనులు నివసించే గ్రామాల్లో ఈ పథకం కింద అభివృద్ధి పనులు చేపడతామని జిల్లా కలెక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలిపారు.

---------------------------

హైదరాబాదులోని బి.హెచ్.ఇ.ఎల్. డిపో నుండి ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా విజయవాడకు కొత్తగా రెండు ఈ – గరుడ బస్సులను ఈ రోజు నుండి అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలంగాణా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రంగారెడ్డి రీజినల్ మేనేజర్ శ్రీలత నిన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బస్సులు రామచంద్రాపురం ..., బీరంగూడ ...., చందా నగర్ ..., మియాపూర్ ...., నిజాం పేట క్రాస్ రోడ్స్ హౌసింగ్ బోర్డు తదితర ప్రాంతాల మీదుగా ఔటర్ రింగ్ రోడ్డు నుండి విజయవాడకు పయనిస్తాయి.

---------------------------

దేశ విదేశాల్లో పేదల గృహ నిర్మాణాలను పరిశీలించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో అత్యుత్తమైన టిడ్కో గృహాలను నిర్మిస్తోందని పురపాలక ...., పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో పలు అభివృద్ధి పనులు ...., టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులను జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి నిన్న పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ .... ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇళ్ల నిర్మాణం జరుగుతోందని .... కాల పరిమితి ముగిసిన నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వ అనుమతిని మరలా తీసుకుని ఇళ్లను నిర్మిస్తున్నామని ..., రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గృహాలకు మంచినీటి కుళాయిలను ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లో చేనేత కార్మికులను ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని చేనేత ...., జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. విజయవాడలో నిన్న ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ .... చేనేత కార్మికులను ఆదుకోవడానికి ప్రభుత్వం ఇప్పటికే పలు కార్యక్రమాలు ప్రారంభించిందని చెప్పారు. వారికి ఏడాది పొడవునా పని కల్పించే విధంగా కార్యాచరణ రూపొందించిందని ..., ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా దుస్తుల తయారీలో నేతన్నలకు శిక్షణ ఇవ్వడంతో పాటు మార్కెటింగ్ సదుపాయం కూడా కల్పిస్తారని, రాష్ట్ర వ్యాప్తంగా ఎగ్జిబిషన్లు

నిర్వహించడం, ఈ – కామర్స్‌లో చేనేత వస్త్రాల విక్రయాలకు అవకాశం కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నామని మంత్రి సవిత వివరించారు.

---------------------------

గిరిజనుల అభివృధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలా వీరాంజనేయ స్వామి అన్నారు. ఒంగోలులో అఖిలభారత గిరిజన ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో నిన్న నిర్వహించిన డైమండ్ జూబ్లీ ఉత్సవాలకు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు, జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అర్హులైన పేదలకు, ఉద్యోగులకు ఒకటో తేదీన పెన్షన్ జీతాలు అందిస్తున్నామన్నారు. వేటచేసి జీవనం సాగించే వారికి గుర్తింపు కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు.

---------------------------

కొమురిన్ ప్రాంతం నుండి ఇంటీరియర్ తమిళనాడు మీదుగా రాయలసీమ వరకు ఉపరితల ద్రోణి ఆవరించి ఉందని హైదరాబాదు వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో వచ్చే రెండు రోజుల పాటు ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

======================